## మూడవ పాఠం
## الدرس الثالث

## తౌహీదె అస్మా వ సిఫాత్ 1/2
## توحيد الأسماء والصفات ١/ ٢

**(3) తౌహీదె అస్మా వ సిఫాత్** అంటే: అల్లాహ్ స్వయాన తన గురించి మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం అల్లాహ్ గురించి ఏ పవిత్ర నామముల, ఉత్తమ గుణముల గురించి తెలిపారో వాటిని అల్లాహ్‌కు తగిన రీతిలో విశ్వసించుట.

వాటిని ఏ మాత్రం '①తహ్ రీఫ్', '②తఅ్ తీల్', '③తక్ యీఫ్', '④తమ్ సీల్' లేకుండా నమ్ముట విధిగా ఉంది.

①**'తహ్ రీఫ్'** అంటేః ఏ ఆధారము లేకుండా నామగుణాల భావాన్ని మార్చుట. తారుమారు చేయుట.

②**'తఅ్ తీల్'** అంటేః అల్లాహ్ గుణనామాలన్నిటిని లేదా కొన్నిటిని తిరస్కరించుట. అల్లాహ్ ను నిరాకారునిగా భావించుట.

③**'తక్ యీఫ్'** అంటేః అల్లాహ్ గుణాలను మాట, ఊహ ద్వారా ఏదైనా ఒక రూపం ఇచ్చే ప్రయత్నం చేయుట.

④**'తమ్ సీల్'** అంటేః అల్లాహ్ గుణాలను సృష్టి గుణాలతో పోల్చుట. లేదా సృష్టి గుణాల మాదిరిగా ఉంటాయని విశ్వసించుట.

ఏ గుణాలకు అతీతుడని స్వయం అల్లాహ్ తన గురించి మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ గురించి తెలిపారో వాటి నుండి అల్లాహ్‌ను అతీతునిగా నమ్మాలి.

**పవిత్ర నామముల ఉదాహరణ:** పవిత్రుడైన అల్లాహ్ 'అల్ హయ్యు' తన నామమని తెలిపాడు. అయితే 'అల్ హయ్యు' అల్లాహ్ నామాల్లో ఒకటని నమ్ముట విధిగా ఉంది. ఇంకా ఆ పేరులో ఉన్న భావాన్ని విశ్వసించడం కూడా విధిగా ఉంది. అనగా ఆయన శాశ్వతముగా ఉండువాడు, ఆయనకు ముందు ఎవరు లేరు, తరువాత ఎవరు లేరు. (ఆయన సజీవుడు, నిత్యుడు).

అదే విధముగా 'సమీఅ్' ఆయన పేరు. అయితే 'సమీఅ్' ఆయన పేరు అని మరియు 'సమఅ్' (వినుట) ఆయన గుణం అని నమ్ముట విధిగా ఉంది.